# గులాబీ పార్టీని గెలిపిద్దాం

- కారు గుర్తును ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- గ్రామాల్లో జోరుగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం



కల్వకుర్తి రూరల్: తర్నికల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కల్వకుర్తి రూరల్, నవంబర్ 20 : కల్వకుర్తి ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుందామని తర్నికల్ గ్రామ రైతు సమన్వయ సమితి కన్వీనర్ సురేశ్‌గౌడ్ అన్నారు. సోమవారం కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు పెద్ద కొడుకులా ఆసరా పింఛన్, యువతుల వివాహానికి మేనమామ వలె కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ అందిస్తున్నారని వివరించారు. అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకి తమ ఓటును వేయాలని కోరారు. నియోజకవర్గంలో అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని, పార్టీకి అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఊరూరా జోరుగా ప్రచారం

వెల్దండ, నవంబర్ 20 : మండల కేం ద్రంతో పాటు మండల పరిధిలోని అజిలాపూర్, అంతిరెడ్డిపల్లి, కొట్ర, చౌదర్‌పల్లి, రాచూర్ తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా సోమవారం నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. .గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ పార్టీ ప్రచార కరపత్రాలు పంచి పెట్టారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమం మండల రైతుబంధు అధ్యక్షుడు భాస్కర్‌రావు, మాజీ ఎంపీటీసీ కడారి కృష్ణయ్య, అజిలాపూర్ ఉపసర్పంచ్ కొట్ర కర్ణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెల్దండ ఎంపీటీసీ నిరంజన్, యాదగిరి, ఆనంద్, శంకర్, ప్రభాకర్, కృపానందం, రాము, అర్జున్, శేఖర్, రవి, బాలరాజు, చంద్రశేఖ ర్, వెంకటయ్య, ప్రసాద్, ఈదులపల్లి శ్రీనివాసులు, గజిని శ్రీను, శ్రీకాంత్, రాజు, శివ, వెంకటయ్య, వెంకట్ ముదిరాజ్, ఎంఎస్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, మల్లయ్య, బాలకృష్ణ, సాయిలు, మట్టపర్వతాలు గౌడ్ పాల్గొన్నారు.

## జైపాలన్న గెలుపుకోసం ..

తలకొండపల్లి, నవంబర్ 20: కల్వకుర్తి నుంచి జైపాల్‌యాదవ్‌ను గెలిపించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా అసెంబ్లీకి పంపేందుకు కలిసి కట్టుగా ప్రచారం చేస్తూ ముందుకుసాగాలని మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం తలకొండపల్లి మండలం వెల్జాల్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరు తూ.. గ్రామంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత అనేక సం క్షేమ కార్యక్రమాలతో ప్రజలకు మేలు జరిగిందన్నారు. ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శేఖర్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, వార్డు సభ్యులు శ్రీరాం, సుధాకర్, వెంకటయ్య, పరంధాములు, వెంకటయ్య, రాజు, రాఘువేందర్, ప్రసాద్, ఎల్లయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.



వెల్దండ: కారు గుర్తుకు ఓటేయాలని కొట్రలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



వెల్జాల్‌లో ప్రచారం చేస్తున్న శ్రీనివాస్‌యాదవ్

## కాంగ్రెస్‌తోనే కరెంటు కష్టాలు



ఊర్కొండ: బొమ్మరాజుపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఊర్కొండ, నవంబర్ 20: మండలం లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. మండల కేంద్రంతో పాటు, ఊర్కొండ పేట, జకినాలపల్లి, బొమ్మరాజుపల్లి, రాంరెడ్డిపల్లి, ముచ్చర్లపల్లి, ఇప్పపహాడ్, మాదారం, గుడిగానిపల్లి, జగబోయిన్‌పల్లి, రాచాలపల్లి, నర్సంపల్లిలో సోమవారం రాష్ట్ర నా యకులు నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ, కరాటే అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీ గోపాల్ గుప్త నాయకులు జంగ య్య, రమేశ్, సర్పంచులు అనితనాగోజి, లక్ష్మమ్మ, అంజయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము రాజయ్య, ఆంజనేయులు, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వీరారెడ్డి, గిరినాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఊర్కొండ మండల ప్రదాత లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సీఎం కేసీఆర్ పాలనలో రైతులు 24 గంటల కరెంటుతో మూడు పంటలు పండించుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 3గంటల కరెంటుతో మళ్లీ పాత రోజులు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం



ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పీటీసీ దశరథ్ నాయక్

కడ్తాల్, నవంబర్ 20: నిరుపేదలను ఆదుకోవడమే రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు లక్ష్యమని జెడ్పీటీసీ, ట్రస్టు చైర్మన్ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని గాన్గుమార్లతండా గ్రామ పంచాయతీలో గల కొండ్రిగానిబోడు తండాలోని నిరుపేద కొర్ర రామునాయక్ ఇంటి నిర్మాణానికి, సోమవారం ట్రస్టు తరఫున జెడ్పీటీసీ రూ.10వేలు, ఉప సర్పంచ్ శారదాపాండునాయక్ రూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ మండలంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, రైతుబంధు సమితి గ్రామాధ్యక్షుడు జంగయ్య, ఉపసర్పంచ్ వినోద్, నాయకులు రాఘవరెడ్డి, శ్రీనివాస్, పర్వతాలు, వెంకటేశ్, చందర్ పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఆమనగల్లు, నవంబర్ 20 : ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని స్వీప్ కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎ.జంగయ్య, మున్సిపల్ కమిషనర్ శ్యామ్‌సుందర్ అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఆమనగల్లులోని బస్టాండ్ ఆవరణలో, గాంధీ చౌరస్తాలో సిబ్బందితో కలిసి స్వీప్ కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎ.జంగయ్య ఓటు హక్కును వినియోగించుకోవాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు ఓటు విలువను తెలిపారు. సమాజ హితాన్ని కోరే మంచి వ్యక్తిత్వం గల వారిని ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా సంఘాల ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కడ్తాల్, నవంబర్ 20 : పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పర్యావరణ శాస్త్రవేత్త సాయిభాస్కర్‌రెడ్డి అన్నారు. మండలలోని అన్మాస్‌పల్లిలో గల ఎర్త్ సెంటర్‌లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ పర్యావరణ సంస్థ–ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రకృతి ప్రేరణ సదస్సు సోమవారం సాయంత్రం ముగిసింది. సదస్సుకు ముఖ్యఅతిథిగా సాయిభాస్కర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని పేర్కొన్నారు. సహజ వనరులను కాపాడటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాలుష్యాన్ని తగ్గిస్తూ పుడమిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

# సీఎం సభతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్

- వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
- సీఎం కేసీఆర్ ప్రసంగానికి ఆద్యంతం సభికుల స్పందన



కడ్తాల్ : సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు (ఫైల్)

ఆమనగల్లు/ కడ్తాల్/ తలకొండపల్లి, నవంబర్ 20: ఎన్నికల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కి మద్దతుగా, కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. ఆశీర్వాద సభకు నియోజకవర్గం నుంచి వేలాదిగా ప్రజలు తరలిరావడంతో సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. సభకు కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల్ మండలాల నుంచి పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యారు. సీఎం కేసీఆర్ సభ వేదికపైకి వచ్చే సమయంలో ప్రజలు ఈలలు, చప్పట్లతో ఘన స్వాగతం పలికారు. సభలో సీఎం కేసీఆర్ ప్రసంగానికి ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. కాంగ్రెస్ పార్టీ చేసిన విమర్శలకు యువత చప్పట్లు, ఈలలు వేశారు. కాంగ్రెస్‌కి ఓటేస్తే రైతులు పడే ఇబ్బందులను సీఎం కేసీఆర్ వివరించినప్పుడు ప్రజలు ఆసక్తిగా విన్నారు. సీఎం కేసీఆర్ సభలో చెప్పిన అంశాలు ప్రజల్లోకి లోతుగా వెళ్లాయి. సీఎం కేసీఆర్ చేసిన ప్రసంగంపై నియోజకవర్గంలోని అన్నిగ్రామాలు, పల్లెలు, తండాల్లో విస్తృత చర్చ మొదలైంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మూడుగంటల కరెంట్, ధరణి రద్దుతో పడే బాధలు, రైతుబంధు వస్తుందో... రాదనే విషయాలపై రైతులు, ప్రజలు చర్చించుకుంటున్నారు. సీఎం కేసీఆర్ సభ సక్సెస్ కావడంతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో కొత్త జోష్ మొదలైంది. ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ చెప్పిన విషయాలను ప్రజలు వివరిస్తూ బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని, భూ సమస్యలు మళ్లీ వస్తాయని ప్రజలకు వివరిస్తున్నారు.

## రైస్‌మిల్లుల్లో ధాన్యం వివరాలు ఉండాలి

ఆమనగల్లు, నవంబర్ 20: రైతులు పండించిన ధాన్యం రైస్‌మిల్లులకు తరలించినప్పుడు రైస్ మిల్లు నిర్వాహకులు వాటి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, అలా చేయకపో తే ఆ మిల్లులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ రఘునందన్ స్పష్టం చేశారు. సోమవారం ఆమనగల్లు మండలంలోని పలు రైస్‌మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లర్లు ఫామ్–బీ లో రైతుల వద్ద వివరాలు నమోదు చేయాలని సూచించారు. అనంతరం లెవీ ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## శివుడికి అభిషేకాలు

కల్వకుర్తి, నవంబర్ 20: కార్తీక మాసం తొలి సోమవారాన్ని పురస్కరించుకొని కల్వకుర్తిలో శివ స్వాములు శివుడికి పడిపూజ నిర్వహించారు. శివుడికి అభిషేకాలు చేశారు. శివనామ స్మరణ చేస్తూ భజనలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలకు గురుస్వామి ఆనంద్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో సన్మానించారు.గురుస్వాములు జంగయ్య, ఆంజనేయులు, వెంకటయ్యగౌడ్, కాశీం, నిరంజన్, పర్వతాలు, రాఘువేందర్‌గౌడ్ పాల్గొన్నారు.